# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

గురువారం 01, జూన్ 2023 8 పేజీలు




తెలంగాణ రాష్ట్ర

## దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



*ఉమ్మడి ఆదిలాబాద్‌బ్యూరో, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలు, అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయా కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులతో వేరు వేరుగా సమీక్షించారు.

2 లో..

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా .... నిర్వహించాలి,

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

**-రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీధర్**

2 లో..



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను వైభోవో పేతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీధర్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సింగరేణి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశానికి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, డి.ఎఫ్.వో.శివ్ ఆశిష్ సింగ్, డి.సి.పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని అడుగు"ఎడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్స వాలను పండుగ వాతా వరణం లో వైభో వపేతంగా నిర్వహించి విజ య వంతం చేయా లని తెలి పారు.



## దశాబ్ది ఉత్సవాలు, నూతన సమీకృత కలెక్టరేట్ ప్రారంభోత్సవాలపై అధికారులు.... అప్రమత్తంగా ఉండాలి

2 లో..



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీలు

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

జూన్ 4వ తేదిన నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించడానికి ముఖ్యమంత్రి కె.చంద్రవేఖర్‌రావు రానున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో జూన్ 2 నుంచి మొదలయ్యే దశాబ్ది ఉత్సవాలు, నూతన సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభంపై కలెక్టర్ వరుణ్‌రెడ్డి జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్‌తో కలిసి ఆయా శాఖల అధి కారులతో సమీక్షా సమా వేశం నిర్వహిం చారు.




వివరాలు 2 లో..

## శాఖలన్నీ రైతు వేదికలను వినియోగించుకునేలా.... ఆదేశాలు

ఇంత వరకు వ్యవసాయ శాఖకే పరిమితం

అన్ని శాఖల అధికారులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో అనేక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దేశానికి వెన్నుముక రైతు. రైతులు నిరంతరం శ్రమిస్తేనే పంటలు పండుతాయి. తద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. పాలకులు రైతులను అన్ని విధాలుగా మంచిగా చూసుకున్నప్పుడే నాలుగు మెతుకులు తినే భాగ్యం ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. ఈ నేపథ్యంలో రైతులను సంఘటితం చేసేందుకు రైతులంతా ఒక చోట చేరి వ్యవసాయం, పంటల సాగు తదితర అంశాలు చర్చించుకునే నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు వేదికలను నిర్మించింది.

## పిల్లలను విక్రయించిన.... ముఠా గుట్టురట్టు

2 లో..



9మంది అరెస్ట్
కేసు నమోదు
రూరల్ పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

పిల్లలను విక్రయించిన ముఠా పోలీసులు గుట్టురట్టు చేశారు. బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. కర్నాటక రాష్ట్రానికి చెందిన శీతలే రమ, ఆమె కూతురైన సింది కోమల్ భర్త సూర్యలు కలిసి సంతానం లేని జంటలను గుర్తించి, జల్సాలకు అలవాటు పడి శీతలే రమ తమ్ముడైన ఆర్ఎంపీ డాక్టర్ జగన్నాద్ ఆదిలాబాద్‌కి గత 1.5 సంవత్సరాల క్రితం కలిసినప్పుడు కర్ణాటకలో పిల్లలు లేని జంటలు, పెంచుకోవడానికి ఆడ, మగ పిల్లలు కావాలని అడుగుతున్నారు. ఆదిలాబాద్‌లో చుట్టుపక్కల ఎవరైనా సాదుకునేందుకు ఇచ్చేవారు ఉంటే చెప్పు అని చెప్పగా అదే విషయము బంగారిగూడకు చెందిన షారుక్‌కి చెప్పి ఎవరూ అయినా చిన్న పిల్లలు ఉంటుప చెప్పు అవసరం అయితే డబ్బులు ఇస్తారని చెప్పారు.1.5 సంవత్సరాల క్రితం బంగారిగూడకు చెందిన గంగాధర్ యొక్క భార్య రాధ ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చి అనారోగ్యంతో మరణించింది.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జారీ చేసిన కార్యచరణ ప్రకారం జూన్ 2 నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు ప్రతి రోజు కేటాయించి కార్యక్రమాలను నిర్ధిష్ట ప్రణాళికతో ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, కార్యక్రమాలకు సంబందించిన సామాగ్రి అందించడం జరుగుతుందని, విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జూన్ 2వ అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించాలని, 3వ తేదీన తెలంగాణ రైతు దినోత్సవం నిర్వహణ కొరకు నియమించి ప్రత్యేక అధికారులు వారి పరిధిలో ఏర్పాట్లను పర్యవేక్షించాలని, ఈక్రమంలో జిల్లాలోని 55 రైతు వేదికలను అందంగా అలంకరించి రైతు సంక్షేమ పథకాలపై ఊరురా డప్పు చాటింపు చేయించి రైతులతో కలిసి రానయలీగా డప్పు వాయిద్యాలతో రైతు వేదికలకు చేరుకోవాలని, 9వ సంవత్సరాల కాలంలో రైతు సంక్షేమాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అమలు చేస్తున్న తీరు, ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో పెరిగిన సాగు విస్తీర్ణం, వినుత్న పంటల కార్యక్రమం నిర్వహించి సంబంధిత గోప్రతులు, కరపత్రాలను పంపిణీ చేయాలని, ఉత్తమ రైతులను సన్మానించుకోవాలని, రైతులకు భోజనం ఏర్పాటు చేయాలని, ప్రతి రైతు వేదిక వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని తెలిపారు. జూన్ 4న సురక్షా దినోత్సవం సందర్భంగా ఉదయం 9గం॥లకు నస్పూర్ నుండి మంచిర్యాల పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించాలని, మధ్యాహ్నం టెక్నాలజీ డిస్ప్లే, సాయంత్రం పోలీసు వీరులు సాధించి విజయాలు తెలిపే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని, 9ఏండ్ల కాలంలో పోలీసు వ్యవస్థ సాధించిన విజయాలు తెలిసేలా కరపత్రాల రూపంలో పంపణీ చేయాలని తెలిపారు. జూన్5న విద్యుత్ విజయోత్సవంలో భాగంగా విద్యుత్ రంగంలో సాధించిన గుణాత్మకమైన మార్పులు, సాధించిన విజయాలతో ఫ్లెక్సిలు, బుక్లెట్ల ద్వారా ప్రజందరికి తెలియజేయాలని తెలిపారు. సింగరేని సంస్థ విజయాలను తెలిపేలా శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో లఘుచిత్రాలు ప్రదర్శించడంతో పాటు వివిధ స్టాల్స్ ఏరానపటు చేయాలని తెలిపారు. జూన్ 6న పారిశ్రామిక ప్రగతిలో భాగంగా పారిశ్రామిక రంగంలో జరిగిన విప్లవాత్మక మార్పులు, సాధించిన ప్రగతి అంశాలను వివరించాలని, జూన్7న సాగునీటి దినోత్సవంలో భాగంగా సాగునీటి రంగంలో సాధించిన అద్భుతమైన ప్రగతిని వివరిస్తూ ప్రతి నియోజక వర్గంలో 1వేయి మందితో సభ నిర్వహించాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకో వాలని తెలిపారు. జూన్ 11న సాహజత్య దినోత్సవంలో భాగంగా జిల్లాలోని తెలుగు, ఉర్దూ కవులతో కవి సమ్మేళనం నిర్వహించాలని, మొదటి 5 స్థానాలలో నిలిచిన వారిని సన్మానించి ఉత్తమ కవిని రాష్ట్ర స్థాయి సమ్మేళనానికి పంపించాలని, 12న తెలంగాణ రన్‌లో భాగంగా ప్రతి అసెంబ్లి నియోజకవర్గంలో 2కిలోమిటర్ల రన్ నిర్వహించాలని, 13న మహిళా దినోత్సవంలో భాగంగా నియోజకవర్గాల వారిగా ఆశ, అంగన్వాడి టీచర్లు సెర్ఫ్ ఉద్యోగుల సహకారంతో మహిళా సమావేశం నిర్వహించాలని, 14న వైద్య-ఆరోగ్య దినోత్సవంలో భాగంగా కె.సి.ఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, 15న పల్లెప్రగతి దినోత్సవంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ ముందు జాతీయ జెండా ఎగురవేయాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, 16న పట్టణ ప్రగతి దినోత్సవంలో భాగంగా త్రపి మున్సిపల్ కార్యాలయం ముందు జాతీయ జెజెండా ఎగురవేయాలని, పట్టణంలో ప్రజా ప్రయోజనం కొరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పనుల వివరాలు తెలియ ఎజేయా లని తెలిపారు. 17న గిరిజ నోత్సవంలో భాగంగా గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలపై గిరిజన గ్రామాలలో సభలు ఏరానపటు చేసి ప్రజలకు వివరించాలని, 18న మంచినీళ్ళ పండగలో భాగంగా ప్రజలకు శుద్ధజలం అందించేందుకు చేపట్టిన మిషన్ భగీరథ పథకంతో పాటు ఫిల్టరైడ్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల సందర్శన కార్యక్రమాలు నిర్వహించాలని, 19న హరితో త్సవంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాల యాలు, విద్యాలయాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ప్రజల భాగస్వమ్యంతో దశాబ్ది ఉత్సవాల వేడుకలు నిర్వహిస్తున్నామని, ప్రతి అంశంలో జాగ్రత్త వహించాలని, ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగ కుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండా లని తెలిపారు. ఈకార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు, మున్సిపల్ కిమషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలను విక్రయించిన ముఠా గుట్టు రట్టు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** ఆదిలాబాద్‌లో చుట్టుపక్కల ఎవరైనా సాదుకునేందుకు ఇచ్చేవారు ఉంటే చెప్పు అని చెప్పగా అదే విషయము బంగారిగూడకు చెందిన షారుక్‌కి చెప్పి ఎవరూ అయినా చిన్న పిల్లలు ఉంటుఏ చెప్పు అవసరం అయితే డబ్బులు ఇస్తారని చెప్పారు. 1.5 సంవత్సరాల క్రితం బంగారిగూడకు చెందిన గంగాధర్ యొక్క భార్య రాధ ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చి అనారోగ్యంతో మరణించింది. వారికి అప్పటికే ముగ్గురు ఆడ పిల్లలున్నారు. ఈవిషయం తెలుసుకున్న షారూక్, గంగాధర్‌ను సంప్రదించి ఆర్‌ఎంపీ డాక్టర్ జగన్నాథ్ చెప్పిన విషం తెలిపి, పిల్లలను దత్తత గురించి అడగగా గంగాధర్ పిల్లలను ఇవ్వడానికి ఒప్పుకొని తనకు డబ్బులు ఇస్తే పిల్లలను ఇస్తానను అని చెప్పగా అదే విషయం ఆర్‌ఎంపీ డాక్టర్ జగన్నాథ్‌కు చెప్పగా తాను కర్నాటకలో ఉన్న తన అక్క రమకి



విషయం చెప్పి జగన్నాథ్, రమ, కోమల్‌లు గంగారంను కాంటాక్ట్ అయి రూ. 3లక్షలు ఇస్తాము, పిల్లలను ఇవ్వమని చెప్పగా తర్వాత గంగాధర్ పిల్లలు అనారోగ్యంనకు గురికావడంతో వెంటనే గంగాధర్ రమ, కోమల్ లను ఫోన్ ద్వారా సంప్రదించగా ఆమె పిల్లల చికిత్స నిమిత్తం గంగాధర్, తమ్ముడు యగు అశోక్‌కు కోమల్ ఫోన్ ద్వారా డబ్బులు పంపించగా పిల్లలకు చికిత్స చేయించిన అనంతరం, గంగాధర్, అశోక్‌లు రమను కోమల్‌ను సంప్రదించగా రూ.2లక్షల 50వేలకు ఒప్పుకొని ఇద్దరు ఆడ పిల్లలను అమ్ముతానని గంగాధర్ ఒప్పుకోనగా సరేనని చెప్పి వారు గంగాధర్‌ను కర్నాటక రాష్ట్రంకు రమ్మని చెప్పగా గంగాధర్ అతని తమ్ముడు అశోక్, అతని అక్క గంగమ్మ గంగాధర్ అత్త గంగమ్మలు, వినోద్ యొక్క కారులో వినోద్ కారు నడపగా కర్ణాటకలోని కుంట కార్వా గ్రామంనకు వెళ్లి రమ, కోమల్‌లకు అప్పగించారు. ఈవిషయమై చైల్డ్ వెల్ఫేర్ అధికారికి తెలియగా వెంటనే అతను ఆదిలాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా ఆదిలాబాద్ ఎస్పీ, ఆదిలాబాద్ డీఎస్పీ ఆదేశానుసారంగా రూరల్ సీఐ ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్ ఫామ్ చేసి కర్నాటక రాష్ట్రంకు పంపించగా టీమ్ వెళ్లి అక్కడ శీతలే రమ, పిల్లలను కొన్న జంటలను పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకున్నారు.

# శాఖలన్నీ రైతు వేదికలను వినియోగించుకునేలా ఆదేశాలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో అనేక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దేశానికి వెన్నుముక రైతు. రైతులు నిరంతరం శ్రమిస్తేనే పంటలు పండుతాయి. తద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. పాలకులు రైతులను అన్ని విధాలుగా మంచిగా చూసుకున్నప్పుడే నాలుగు మెతుకులు తినే భాగ్యం ప్రతి ఒక్కరికీ




కలుగుతుంది. ఈ నేపథ్యంలో రైతులను సంఘటితం చేసేందుకు రైతులంతా ఒక చోట చేరి వ్యవసాయం, పంటల సాగు తదితర అంశాలు చర్చించుకునే నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు వేదికలను నిర్మించింది. శాస్త్రవేత్తలతో రైతులకు రైతు వేదికల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు ఏ ఏ మోతాదులో వాడాలి, పంటల సాగులో అంతరించాల్సిన పద్ధతులు, పంటల అధిక దిగుబడి సాధనకు సూచనలు తదితర అంశాలపై రైతు వేదికల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలి

ఉమ్మడి ఆదిలాబాద్‌బ్యూరో, ప్రభాతవార్త:



**మొదటి పేజి తరువాయి :** ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారరు. అమవీరులకు నివాళులు, పతాకావిష్కరణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. జూన్ 3న రైతు దినోత్సవ సందర్భంగా జిల్లాలోని 101రైతు వేదికలను అందంగా అలంకరించి పండగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రతి రైతు వేదిక వద్ద 1000 మంది రైతులు పాల్గొనేలా వాహనాలు, ఎడ్ల బండ్లను అందంగా అలంకరించి డప్పులు, వాయిద్యాలతో ఊరేగింపుగా 10గంటలకు రైతు వేదికలకు చేరుకోవాలన్నారు. రైతు వేదికలలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు పంటలపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని, అలాగే రైతులకు ప్రభుత్వం అందించిన రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ తదితర అంశాలపై లబ్ధిపొందిన రైతులతో మాట్లాడించాలని సూచించారు. జూన్ 4న సురక్ష దినోత్సవం, 5న విద్యుత్ విజయోత్సవం, 8న ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. విద్యుత్ విజయోత్సవం సందర్భంగా జూన్ 5న నియోజక వర్గ స్థాయిలో రైతులు, వినియోగదారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో వెయ్యి మందితో కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని సబ్ స్టేషన్లను 21 రోజుల పాటు విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించాలని సూచించారు. జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ సందర్భంగా నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో చెరువుల వద్ద సాయంత్రం 5 నుంచి 7గంటల వరకు చెరువుల పండుగ నిర్వహించాలన్నారు. జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవ కార్యక్రమాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.నటరాజ్, శిక్షణ సహాయ కలెక్టర్ పి. శ్రీజ, ఆర్‌డీఓ రాథోడ్ రమేశ్, జిల్లా అధికారులతో పాటు నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు, మిషన్ భగీరథ, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలు, నూతన సమీకృత కలెక్టరేట్ ప్రారంభోత్సవాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** జూన్ 4వ తేదిన నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించడానికి ముఖ్యమంత్రి కె.చంద్రవేఖర్‌రావు రానున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో జూన్ 2 నుంచి మొదలయ్యే దశాబ్ధి ఉత్సవాలు, నూతన సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభంపై కలెక్టర్ వరుణ్‌రెడ్డి జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్‌తో కలిసి ఆయాశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ శాఖల వారీగా కేటాయించిన బ్లాక్‌లలో విధులు నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండి విధులు సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2 నుంచి 22వ తేది వరకు నిర్వహించే దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని శాఖల వారీగా ఆయా తేదిలలో నిర్వహించే క్రమంలో విజయగాధలు, సంక్షేమ అభివృద్ధి వీడియోలు ప్రదర్శించాలని అన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖ నుంచి పకడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతు ందని అన్నారు. ఈ కార్య క్రమంలో డీఎస్పీ జీవన్‌రెడ్డి, డిఆర్‌వో లోకేష్, ఆర్డీవో స్రవంతి, జిల్లా అధి కారులు, తది త రులు పాల్గొ న్నారు.



# ఆర్జీయూకేటీ బాసర ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

- జూన్ 5 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ
- దరఖాస్తుకు తుది గడువు జూన్ 19
- నోటిఫికేషన్ విడుదల చేసిన వైస్ ఛాన్స్‌లర్, ప్రొఫెసర్ వెంకటరమణ, డైరెక్టర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్

ముధోల్, ప్రభాతవార్త :





రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం బాసర 2023-24 విద్యాసంవత్సరంలో ఆరేండ్ల సమీకృత బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల అయింది. బుధవారం ఆర్జీయూకేటీ పరిపాలన భవనంలో గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఆర్జీయూకేటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వెంకటరమణ, డైరెక్టర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ సంయుక్తంగా నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జూన్ 5వ తేది నుంచి ప్రారంభమవుతుందని, దరఖాస్తు గడువు జూన్ 19న ముగుస్తుందని వికలాంగులు, సీఏపి, ఎన్సిసి, స్పోర్ట్స్ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ తుది గడువు జూన్ 24 వరకు ఉంటుందని అన్నారు. జూన్ 26వ తేదిన ప్రొవిజినల్స్ సీట్ల ఎంపిక జాబితా ప్రకటిస్తామని, 1404 జనరల్ సీట్లు, స్పెషల్ కేటగిరి కింద 96 సీట్లతో పాటు గ్లోబ్ సీట్లు 105 భర్తీ చేస్తామని డైరెక్టర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ వెల్లడించారు. తదనంతరం ఆర్జీయూకేటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకారం రిజర్వేషన్లు ప్రకటిస్తున్నామని, పదవ తరగతిలో వచ్చిన జీపీఏ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ ప్రవేశాలు చేపడుతామని తెలిపారు. 1605 సీట్లు ఈ విద్యాసంవత్సరానికి అందుబాటులో ఉంటాయని, దరఖాస్తు చేసుకున్నప్పటికి ఎమైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి మూడు హెల్ప్‌లైన్ లను అందుబాటులో తీసుకొస్తున్నామని, 7416002245, 7416058245, 741612245 నంబర్లకు కాల్ చేయవచ్చని, పూర్తి వివరాలకు కళాశాల వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఆర్‌జియుకెటి.ఏసి.ఇన్/అడ్మిషన్స్.ఆర్‌జియుకెటి.ఏసి.ఇన్ సంప్రదించాలని సూచించారు. అంతేకాకుండా సాంకేతిక విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల్లో నూతన అంశాలను చేర్చే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, దీనిపై విద్యాశాఖ వారితో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. విదేశీ యూనివర్సిటీలతో పలు ఒప్పందాలు చర్చలు జరుపుతున్నామని తెలిపారు.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్

ముధోల్, ప్రభాతవార్త :



పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాకనిధి ఆపదలో అండగా నిలుస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్ అన్నారు. ముధోల్ ఎంపిడివో కార్యాలయంలో బుధవారం రోజు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.37,500 చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అర్హులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చొరవతో వివిధ రకాల వ్యాధులు, శస్త్ర చికిత్సలు వైద్య ఖర్చులకు అత్యధిక బిల్లులు సీఎం మంజూరు చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించడం జరిగిందన్నారు. పేదల వైద్యానికి సర్కారు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ముత్యం తదితరులు ఉన్నారు.

# దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేద్దాం

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేద్దామని ఎంపిడివో సురేష్‌బాబు సూచించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ద ఉత్సవాల నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ముధోల్ మండల ఎంపిడివో కార్యాలయంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2 నుంచి 21వ తేది వరకు అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. అన్ని గ్రామాలలో ముందే ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, మాజీ పిఏసిఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రాజమాత అహల్యాబాయి హోల్కర్ జయంతి

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలోని ధన్‌ఘర్ గల్లీలో రాజమాత అహల్యాబాయి హోల్కర్ 298 జయంతిని కురుమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి దేవోజి భూమేష్ మాట్లాడుతూ మాల్వా రాజ్యపు రాణిగా సింహాసనాన్ని అధిష్టించిన రాణి అహల్యాబాయి హోల్కర్ తన పరిపాలన కాలంలో హిందూ మత కార్యకలాపాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి పేరొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రి సాయినాథ్, కోలేకర్ శంకర్, చోర్మారే సాయినాథ్, నాగేష్, భోజారాం, తిదతరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకల పెంపకందారులకు అవగాహన

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకం అభివృద్ధి పథకంపై పెంపకం దారులకు సహకార సంఘం ఆధ్వర్యంలో వెటర్నరీ సర్జన్ రవీందర్, ఎంపిడివో సురేష్ బాబు బుధవారం అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెంపకందారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్విని, మైసాజీ, రైతులు గొర్రెలు, మేకల పెంపకందారులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపడుతాం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :





రానున్న వర్షాకాలంలో నిర్మల్ పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం బుధవారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజెండాలోని అంశాలను చర్చించారు. మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని, ఈసారి పట్టణంలోని భారీ మురుగు నీటి కాల్వలను శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 4వ తేదిన సీఎం కేసీఆర్ జిల్లాకు రానున్నారని, పట్టణ అభివృద్ధికి 100 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని విన్నవిస్తామని అన్నారు. ధర్మసాగర్ చెరువులో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషి, సహకారంతో పట్టణంలోని 42 వార్డులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సివిఎన్‌రాజు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా భీమన్న దేవుని విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నర్సాపూర్(జి) మండలంలోని రాంపూర్ గ్రామంలో భీమన్న దేవుని విగ్రహ ప్రతిష్టాపన వేడుకలను బుధవారం రోజు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామి వారి విగ్రహాన్ని భాజా భజంత్రీల మధ్య ఊరేగింపు నిర్వహించారు. పండితులు సంతోష్ శర్మ, యోగేష్ శర్మ, నరేష్ వర్మ, సిద్ధిక్ శర్మ, మణిదీప్ శర్మ, సృష్టిత్ శర్మ ఆధ్వర్యంలో స్వస్తి పుణ్యాహవచనము, గణపతి గౌరీ పూజ, భీమన్న విగ్రహ జలాధివాసం, పుష్పాధివాసము, ధాన్యాధివాసము కార్యక్రమాలను జరిపారు. గురువారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందని నాయక్‌పోడ్ కులస్థులు తెలిపారు.

## జూన్ 2 నుంచి 22 వరకు జరిగే దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

- ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్‌లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో జూన్ 2 నుంచి 22వ తేది వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో బుధవారం గ్రామ కార్యదర్శులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ పండుగ వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో సరోజ, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# తరుగు లేకుండానే ధాన్యం కొనుగోలు చేయాలి

**-బెల్లంపల్లి అసెంబ్లి నియోజకవర్గం కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ఎలాంటి తరుగు లేకుండానే ప్రతి రైదు వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని సిపిఐ బెల్లంపల్లి అసెంబ్లి నియోజకవర్గం కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. నెల రోజుల నుండి రైతుల వద్ద ధాననయం కొనుగోలు చేయకపోవడం చాలా దారుణమని కూడా ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రోజున బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని వేమనపల్లి మండల కేంద్రం, వేమనపల్లి, దస్నాపూర్ మంగేనపల్లి, ఐకెపి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులను లారీ అసోసియేషన్ నాయకులను కలిసిన అనంతరం చంద్రశేఖర్ మాట్లాడారు. ఒక్కో క్వింటాల్‌కు తరుగు పేరిట పది కిలోల వరకు కోత విధాంచడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. దీంతోపాటు నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో లారీలు అన్‌లోడ్ కాకుండా(ఖాళీ చేయకుండా) ఉంటున్నాయని తెలిపారు. పర్యావసానంగా సమయానికి లారీలు దొరక్క మిగతా రైతులు ఇబ్బందుల పాలు కావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. త్వరితగతిన ధాన్యం కొనుగోలు జరగాలంటే ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం కావాలని చంద్రశేఖర్ సూచించారు. ఇందులో భాగంగా వెంటనే రైస్ మిల్లులలో సమీక్ష చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లారీలు అన్‌లోడ్ అయ్యే విధంగా సత్వర చర్యలు చేపట్టాలన్నారు. వారం రోజుల్లో కేవలం 7లారీలు అన్‌లోడ్ అయ్యాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అవగతం తీసుకోవచ్చని చంద్రశేఖర్ వాపోయారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అందె పురుషోత్తం, దేవరమోయిన చిన్న శంకర్, అందె మహేష్, తోకల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి సహకార బ్యాంక్ నూతన భవనం ప్రారంభం

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన డిసిసిబి సహకార బ్యాంక్, గోదాంను జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఆదిలాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ బోజ్జి రెడ్డి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు కలిసి ప్రారంభించారు. బుధ వారం పట్టణంలోని జూబ్లీ మార్కెట్ వద్ద నూతనంగా నిర్మించిన బ్యాంకులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. బ్యాంక్ అధికారులు రైతులకు సకాలంలో రుణాలు అందించి వారి అభివృద్ధి చెందేలా చూడాలని పేర్కొన్నారు. ఈ క్యాక్రమంలో అడిషనల్ కలెక్టర్‌లు చాహత్ బాజ్‌పాయి, రాజేశం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు, జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి అరిగెల మల్లికార్జున్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ ప్లహ్లద్, మార్కెట్ కమిటి చైర్మన్ గాదవేన మల్లేష్, డిసిఓ తారామణి, శ్రీధర్‌రెడ్డి, వివిధ మండలాల సింగిల్ విండో చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, సింగిల్ విండో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణంపై వివాదం

**- పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇరు వర్గాలు**
**- తహాశీల్దార్ జోక్యంతో శాంతించిన రెండు వర్గాలు**

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని బసంతనగర్‌లో కొత్తగా నిర్మించ తలపెట్టిన గ్రామ పంచాయతీ భవనం వివాదస్పందంగా మారింది. గతంలో ఉన్న భవనాన్ని కూల్చివేసి అదే స్థలంలో కొత్త భవనాన్ని నిర్మించేందుకు సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్ రావు, పంచాయతీ పాలక వర్గం ఇటీవల తీర్మాణించింది. తీర్మాణం మేరకు బుధవారం జరిగిన పంచాయతీ భవన నిర్మాణ భూమి పూజకు సర్పంచ్‌తోపాటు పాలక వర్గం సభ్యులు, గ్రామానికి చెందిన అన్ని వర్గాల వారు పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. పంచాయతీ రాజ్ ఎఇ శ్రీనివాస్ భవన నిర్మాణానికి సంబంధించి ముగ్గు పోసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దశలో ఈ స్థలం తనదంటూ గ్రామానికి చెందిన పాత లింగమూర్తి తన కుటుంబ సభ్యులతో సంఘటన స్థలానికి చేరుకొని భూమి పూజ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. సర్వే నెంబర్ 359లో పంచాయతీ భవనం నిర్మిం చాలని, కానీ ప్రస్తుతం సర్వే నెంబర్ 350లో పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నారని, ఈ స్థలం తనదంటూ ఆయన అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతో గ్రామస్థు లకు, లింగమూర్తికి మధ్య ఘర్షణకు దారి తీసింది. గ్రామస్థులందరూ లింగమూర్తిని నిలదీశారు. సర్వే నెంబర్ 350 తన పట్టా భూమని, అక్కడ కాకుండా 359లో నిర్మించుకోవాలని ఆయన బీష్మించాడు. దీంతో మాటామాట పెరిగి పరిస్థితి ఒక దశలో చేయి దాటే స్థితికి చేరుకుంది. వేరే గ్రామానికి చెందిన కొంత మంది మహిళా సంఘాల నాయకురాల్లు ఈ దశలో లింగమూర్తికి మద్ధతుగా రావడంతో గ్రామస్థులు ఒక్కసారిగా మహిళలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంతో ఎలాంటి సంబంధం లేని మహిళలు గ్రామం విషయంలో తలదూర్చడం ఏమిటంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మహిళలు వెనకడుగు వేసి పక్కకు తప్పుకున్నారు. ఎంత సేపటికి పరిస్థితి కొలిక్కి రాకపోవడంతో బసంతనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గ్రామస్థుల వాధనలు, లింగమూర్తి వాధనలు విన్నారు. గ్రామస్థులంతా పంచాయతీ భవన నిర్మాణానికే మద్ధతు ప్రకటించడంతో లింగమూర్తి చేసేదేమీ లేక పెద్దపల్లికి వెళ్లి పోలీసులను ఆశ్రయించాడు. గ్రామస్థులంతా బసంతనగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బసంతనగర్ ఎస్‌ఐని ఆశ్రయించాడు. గ్రామ పంచాయతీ వివాదం అటు పెద్దపల్లి, ఇటు బసంతనగర్ పోలీసుల వద్దకు చేరడంతో గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సాయంత్రం వరకు కూడా పరిస్థితి నివురు గప్పిన నిప్పులాగా ఉండటంతో పాలకుర్తి తహాశీల్దార్ జె.సునీత గ్రామ పంచాయతీ భవనం నిర్మిస్తున్న స్థలానికి చేరుకొని మరోసారి అందరి వాధనలు విని, రెండు రోజుల్లో సర్వే నెంబర్ 350, 359లో నిర్మించాలా అనేదానిపై తాను స్పష్టత ఇస్తానని, అంత వరకు ఎవరూ ఎలాంటి ఘర్షణలకు దిగవద్దని ఆమె సూచించడంతో పరిస్థితి సద్ధుమనిగింది.

# కార్మిక సంఘాల ఐక్యతతోనే మెరుగైన వేతన ఒప్పందం

గోదావరిఖని, ప్రభాతవార్త.

జాతీయ కార్మిక సంఘాల ఐక్యతతోనే మెరుగైన 11వ వేతన ఒప్పందం జరిగిందని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిలో ఫిట్ కార్యదర్శి వంగల రాములు అధ్యక్షతన బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఐక్యత పోరాటం నినాదంతో ఆవిర్భవించేదే సిఐటియు అని అన్నారు. మే 30తో 53 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, కార్మిక రాజ్య స్థాపనే కోరు కునే సిఐటియు, కోల్ ఇండియా, సింగరేణి కార్మి కుల హక్కుల, రక్షణ విషయంలో వేతన ఒప్పందాలలో ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు.

మంచిర్యాల వార్త

# నిరుపేద విద్యార్థినికి విశాక ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



పట్టణంలోని 14వ వార్డు మల్లికార్జున్ నగర్‌కి చెందిన ఐదో తరగతి విద్యార్థిని ఏల్పుల రవిశ్రేనికి బుధవారం విశాక ట్రస్ట్ ద్వారా రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. రవిశ్రేని ఒక ప్రైవేటు పాఠశాలలో ఐదవ తరగతి చదువుతుంది ఇటీవల మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసి ఉత్తీర్ణులై ఆరో తరగతిలో జాయిన్ అయ్యేందుకు అవకాశం పొందింది, నిరుపేద కుటుంబానికి చెందిన రవిశ్రేని తండ్రి మరణించగా తల్లి కూలి పని చేస్తూ బిడ్డని చదివిస్తుంది, మోడల్ స్కూల్లో ప్రవేశం దక్కించుకున్న రవిశ్రేణి ప్రైవేటు స్కూల్లోలోని డ్యూ ఫిజు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. ఈ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న బిజేపి జాతీయ టౌన్ వైస్ ప్రెసిడెంట్ జంగంపల్లి మల్లయ్య, వైద్య శ్రీనివాస్‌లు, మాజీ ఎంపీ, బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి బాలికకు విశాకట్రస్ట్ ద్వారా రూ.10వేలను ప్రకటించగా ఆ మొత్తాన్ని బిజేపి లీడర్లు బాలిక రవిశ్రేణికి అందించారు.

# రాళ్ళబండి రాజన్న సేవలు అభినందనీయం

**-శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ జియం కార్యాలయం పర్సనల్ విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా సుదీర్ఘ కాలం విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన రాళ్లబండి రాజన్న సింగరేణి సంస్థకు అందించిన సేవలు అభినందనీయమని ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి అన్నారు. బుధవారం జియం కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో రాళ్లబండి రాజన్న దంపతులను జియం పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. రాళ్లబండి రాజన్న శేష జీవితం ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, డిజియంలు అరవింద రావు, చిరంజీవులు, శివ రావు, ఫైనాన్స్ మేనేజర్ పద్మ, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్ రావు, సీనియర్ పిఓ పి.కాంతరావు, సీనియర్ ఐటి ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు చుక్కెదురు

నర్సింహులపేట, మే 31,ప్రభాతవార

మండలంలోని గోపాతండ గ్రామపంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు ప్రారంభత్సోవాలు చేయడానికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ వచ్చిన సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముఖ్యమంత్రి కేసిఅర్‌ను గురించి పొగడ్తున్న క్రమంలో సమావేశంలో నుండి ఓ మహిళా లేచి నిలపడి కేసిఅర్ ఏం చేశాడని ప్రశ్నించడంతో ఎమ్మెల్యే అమహిళాపై అగ్రహాం వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శిని పిలిచి కేసిఅర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఈమేకు అక్కర్లేదు ఈమే పెన్షన్ తొలగించండని ఆదేశించారు.

# దివ్యాంగుల పోరాటానికి పాయల్ శంకర్ మద్దతు



ఆదిలాబాద్, ప్రభాతవార్త: దివ్యాంగులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం ముందు దివ్యాంగులు చేపట్టిన ధర్నాలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు మరో కాలనీ ఏర్పాటు చేసి అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వాలన్నారు. అర్హులైన దివ్యాంగులకు ఇవ్వాల్సిన పెన్షన్లు ఇవ్వకుండా వారిని ఇబ్బంది పెట్టడం అమానవీయమన్నారు. ఈ ప్రభుత్వం సమాజంలోని ప్రతి ఒక్కరిని ఇబ్బంది పెడుతూ నానా వేదన పెడుతోందని, చివరికి దివ్యాంగులను కూడా వదిలిపెట్టడం లేదన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ దివ్యాంగులకు ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈధర్నాలో జిల్లా నాయకులు, కార్యకర్తలు ముకుంద్, దినేష్ మటోలియా, మయూర్ చంద్ర పాల్గొన్నారు.

## కిడ్నీ సమస్యతో బాధపడుతున్న యువతికి రక్తదానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని మధునపూర్ గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన యువతి రేవతి కిడ్నీ సమస్యతో గత కొంత కాలంగా బాధపడుతున్న రేవతి (22) అనే యువతికి బి పాజిటివ్ రక్తం అవసరమున్నందున వెంటనే వాళ్ల కుటుంబ సభ్యులు బరంపూర్ గ్రామానికి చెందిన వినోద్‌రెడ్డిని సంప్రదించగా ఆయన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నేరడిగొండ మండల కో ఆర్డినేటర్ అయినటువంటి కుంట కిరణ్‌కుమార్‌రెడ్డిని చరవాణిలో సంప్రదించగా ఆయన వెంటనే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్యాటన్ మేకల వెంకట స్వామిని సంప్రదించగా ఆయన వెంటనే ఆదిలాబాద్ రిమ్స్ రక్తనిధి కేంద్రానికి వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఆయనను యువతి కుటుంబ సభ్యులు రిమ్స్ సిబ్బంది అభినందించారు.

## నిరుపేద వివాహానికి ఆసరాగా బిఆర్ఎస్ నేతలు

ముస్తాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని నామాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలోని అమ్మాయి నాగలక్ష్మి వివాహం సందర్భంగా ఎంపిపి జనగామ శరత్ రావు 50 కిలోల బియ్యం, కల్వకుంట్ల గోపాల్ 50 కిలోల బియ్యం మొత్తం క్వింటాల్ బియ్యాన్ని బిఆర్ఎస్ నాయకులు ఆ కుటుంబానికి అందించి ఆసరాగా నిలిచారు. ఈ సందర్భంగా ఆ కుటుంబీకులు బిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల బిసి సెల్ ఉపాధ్యక్షుడు గొడుగు శంకర్, చీకోటి నర్సింలు తదితరులున్నారు.

## సింగరేణిలో నిర్వహించే తెలంగాణ దశాబ్ది వేడుకలకు జాతీయ సంఘాలను ఆహ్వానించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

జూన్ 5న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో నిర్వహించే తెలంగాణ దశాబ్ది వేడుకలకు జాతీయ సంఘాలను ఆహ్వానించాలని యాజమాన్యాన్ని జాతీయ సంఘాల నాయకులు బి.జనక్ ప్రసాద్, కె.వీరభద్రయ్య, తుమ్మల రాజారెడ్డి, యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం పదవీ కాలం పూర్తయినప్పటికీ, ఒక్క టిబిజికెఎస్ యూనియన్‌ను మాత్రమే ఈ వేడుకలకు ఆహ్వానించడం హేయమైన చర్యని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఏ ఒక్క సంఘం మాత్రమే పాల్గొనడం వల్ల స్వరాష్ట్రం సాధించలేదని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను సంతోషంతో, సానుకూల పరిస్థితులలో సంబరంగా జరపాలని అన్ని జాతీయ కార్మిక సంఘాలు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆహ్వానం అందించకపోతే పెద్ద ఎత్తున నిరసన చేపడుతామని అన్నారు.

## ధూమపానం ఆరోగ్యానికి హానికరం

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ధూమపానం ఆరోగ్యానికి హానికరమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుంచి తెలుగు తల్లి కూడలి వరకు అక్కడ నుంచి తిరిగి ఎంసిహెచ్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్ఓ మాట్లాడుతూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని 1989లో ప్రారంభించారని, పొగాకు ఉత్పత్తుల వాడకం మూలంగా క్యాన్సర్ భారీన పడే అవకాశం ఉందని, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని, పొగాకు ఉత్పత్తులను వాడి ఎక్కడ పడితే అక్కడ ఉమ్మివేయడం వలన పర్యావరణానికి ముప్పు అని ఆయన తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగడం చట్ట విరుద్ధమని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదని పేర్కొన్నారు. అనంతరం పొగాకు ఉత్పత్తులను వాడబోమని ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పురుషోత్తం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మహేందర్ కుమార్, రాఘవాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లావణ్య, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, ఎన్‌సిడి కో ఆర్డినేటర్ రాజేశ్, ఐఆర్‌సిఎస్ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

## సిఇఆర్ క్లబ్‌లో ఆటల పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 ఏరియా సిఇఆర్ క్లబ్‌లో బుధవారం యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలకు, పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు సవితా మనోహార్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. మహిళలకు, పిల్లలకు బాంబే ఇన్ సిటీ, బాల్ త్రో, బాల్ ఇన్ ద బాస్కెట్, మ్యూజికల్ చైర్ తదితర పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పి.వి.రమణ, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలు తదితరులున్నారు.

ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## ఘనంగా ఆంజనేయ విగ్రహ ప్రతిష్టపన

ఉట్నూర్,ప్రభాతవార్త:



మండలంలోని వేణునగర్‌లో బుధవారం ఆంజనేయ విగ్రహ ప్రతిష్టపన మహోత్సవ కార్యక్రమంలో ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలశ స్థాపన పూర్ణాహుతి హారతి పూజ కార్యక్రమం చేశారు. ఎంపీపీకి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కొల సతన్న, వార్డు మెంబర్ మెస్రం భూమన్న, హిందూ ఉత్సవ కమిటీ అశోక్ , ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## అహిల్యాబాయ్ మరాఠీ సమాజానికి చేసిన సేవలు మరవలేనివి

**- వైస్‌ఎంపీపీ ధవులే బాలాజీ**

ఉట్నూర్, ప్రభాతవార్త:



అహిల్యాబాయ్ హోల్కర్ జయంతి సందర్భంగా బుధవారం ఉట్నూర్ మండల కేంద్రం సలెవాడ గ్రామంలో అహిల్యాబాయ్ హోల్కర్ చిత్రపటానికి ఉట్నూర్ వైస్ ఎంపీపీ ధవులే బాలాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ధవులే బాలాజీ మాటాడుతూ మరాఠా సమాజంలో ఉద్యమ నాయకురాలుగా ఎన్నో పోరాటాలు చేసిన ఘనత అహిల్యాబాయ్ హోల్కర్‌గారిదని కొనియాడారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సల్గరే రవీందర్ అనిల్, బిక్కుసింగ్, సుందర్‌సింగ్ పాల్గొన్నారు.

## ఘనంగా శబరిమాత విగ్రహ ప్రతిష్టాపన

నేరడిగొండ,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న శబరిమాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా బలరాం మాట్లాడుతూ సాదుసంతులు దేశానికి ఆధ్యాత్మిక చింతన చేకూర్చడంలో ఆదర్శమన్నారు. శబరిమాత ఆలయ నిర్మాణం కోసం భూమిని దానంగా ఇచ్చిన నరసాని లక్ష్మీని ఘనంగా సన్మానించారు. ఈమూడు రోజుల కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన సర్పంచ్ వెంకటరమణని కూడా సన్మానించారు. వెంకటరమణ శబరిమాత విగ్రహాన్ని సొంత ఖర్చులతో చేయించారు. దీనికి గాను బలరాం సర్పంచ్‌ని అభినందించారు. ఈకార్యక్రమంలో స్వాములు పీఠాధిపతులు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వృద్ధుడు మృతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు ఎలావేని రాజయ్య ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు స్థానిక పోస్టాఫీస్ వద్ద తాగి, అక్కడి నుంచి నడుచుకుంటూ పోలీస్ స్టేషన్ సమీపానికి రాగానే గమనించిన పోలీసులు హుటాహుటిన సిఐ ఇంద్ర సేనా రెడ్డి, ఎస్ఐ విజయేందర్ పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వచ్చి వెంటనే పోలీస్ వాహనంలో బాధితున్ని ఆసుపత్రికి తరలించారు. ఎక్కువ మొత్తంలో పురుగుల మందు సేవించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మధ్యన కొందరు పురుగుల మందుతో పోలీస్ స్టేషన్‌కు వచ్చి పురుగుల మందు తాగడం పోలీసులకు తలనొప్పిగా మారింది.

# శతాబ్దకాలం కన్నా దశాబ్దకాలంలోనే తెలంగాణ అభివృద్ధి

**- కెసిఆర్ ప్రధాని కావాలని సుదర్శన నరసింహాయాగం**
**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి**

మంథని - ప్రభాతవార్త




శతాబ్దకాలంలో జరగని అభివృద్ధి తెలంగాణలో కేవలం దశాబ్దకాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేసి చూపించాడని తెలంగానణలో దశాబ్దివేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమనాయకునిగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ ముఖ్యమంత్రిగా దశాబ్దకాలంలో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని ప్రపంచానికే తలమానికంగా నిర్మాణం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశాడన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధనంలో ప్రధానంగా నీళ్లు,నిధులు, నియామాకాలపైన ఉద్యమం సాగగా తెలంగాణ సాధించుకున్న తరువాత కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ దా ్వర సాగునీటి సమస్య తీరిందని, మిగులు రాష్ట్రం కావటంలో నిధులు సమస్య లేకుండా పోయిందన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లద్వార నియామాకాల ప్రక్రియ మొదలైందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ప్రజల కోసం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వీటిలో రైతు బందు, రైతు భీమా లాంటివి ఉన్నాయన్నారు. అదేవిదంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నిండునూరేళ్లు ఆయురారోగ్యములతో ఉండాలని కోరుతూ భారతదేశ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తు జూన్ 2న కాటారంలోని ఆంజనేయస్వామి ఆలయంలో సుదర్శన నరసింభాయాగం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ యాగానికి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జూన్ 2నుండి 22వరకు ఘనంగా నిర్వహించుకోవాలని వీటిలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేవిధంగా బిఆర్ఎస్ కార్యకర్తలు క్షేత్రస్తాయిలో పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రూప్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం జూన్ 25న మంథని నియోజకవర్గ కేంద్రంలో 40సంవత్సరాల అనుభవం ఉన్న అధ్యాపకులతో మోడల్ పేపర్లను తయారు చేయించి వారికి మోడల్‌టెస్టు పరీక్షను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలో పాల్గొని గ్రూపు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు తమ టాలెంట్‌ను పరీక్షించుకోవచ్చునని ఈ టాలెంట్ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులు తమ పేర్లను ముందుకు నామోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, డిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ దబ్బెట రాజేశ్, కాటారం మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు డోలి ఆర్జయ్య, మంథని చిరంజీవి, అనుమాల రమేశ్, గోగుల రాజేశ్, పులి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్‌ను కలిసిన ఎంపిటిసి బైరినేని రాము

తంగళపల్లి, ప్రభాతవార్త :



రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్ రవీందర్‌సింగ్‌ను చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు లారీలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే జిల్లా సివిల్ సప్లయ్ అధికారులకు రవీందర్ సింగ్ ఫోన్‌చేసి సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆదేశించిట్లు ఎంపిటిసి రాము తెలిపారు. మరో పది రోజుల్లో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పూర్తి ధాన్యాన్ని రైస్‌మిల్లుకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు రవీందర్‌సింగ్ ఆదేశాలు జారీ చేశారని రాము తెలిపారు.

## మల్లన్న దర్శనానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం

**- ఐదుగురికి గాయాలు**

తంగళపల్లి, ప్రభాతవార్త :



కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వెళ్తున్న సమయంలో తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామ శివారులోని అగ్రికల్చర్ కాలేజీ వద్ద లారీని టాటా ఏసీ వాహనం బుధవారం ఢీకొన్న ఘటనలో ఐదుగురికి గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయాలపాలైన వారిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయాలైన వారంతా జగిత్యాల జిల్లా బల్వంతాపూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు. వీరంతా కొమురవెల్లి మల్లన్న దర్శనానికి ఆటోలో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆటోలో 11 మంది ప్రయాణీకులు ఉన్నట్లు సమాచారం. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు.

## దీర్ఘకాలిక రుణాల చెక్కులు పంపిణీ

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు రైతులకు మంజూరైన దీర్ఘకాలిక రుణాలకు సంబంధించి రూ.23లక్షల చెక్కులను బుధవారం సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పంపిణీ చేశారు. సింగిల్‌విండో కారా ్యలయంలో జరిగిన కార్యక్రమంలో మంథనికి చెందిన శెట్టి సతీష్‌కు బోర్‌వెల్, పైప్‌లైన్, సబ్‌మర్సిబుల్ పంపుసెట్‌కు రూ.5లక్షలు, సిరిపురం గ్రామానికి చెందిన నలవెల్లి శ్రీనివాస్‌కు రూ.6లక్షలు, గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన దాసరి రమాదేవికి రూ.3లక్షలు, చిన్నఓదాల గ్రామానికి చెందిన నాగుల సమ్మయ్యకు రూ.5లక్షలు, మోతుకు కుమారస్వామికి రూ.4లక్షల విలువగల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, సిఈవో మామిడాల ఆశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో డ్రైవర్ల పాత్ర చాలా గొప్పది

**- డ్రైవర్లకు ఇన్సురెన్సుబాండ్లు అందించిన సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



సమాజంలో డ్రైవర్ల పాత్ర చాలా గొప్పదని నిత్యం అనేక మందిప్రజల ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వారిని గమ్య స్థానాలకు చేర్చుతారని అలాంటి వారి జీవితాలకు భద్రత అవసరమని బిజెపి రా ష్ట్రనాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని శ్రీమహాలక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంథని ప్రాంతంలోని వివిధ డ్రైవర్లకు చందుపట్ల అనసూయమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా ప్రమాదభీమాతో పాటు ఐడెంటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో డ్రైవర్ పాత్ర చాలా గొప్పదని ఎన్నో కష్టాలు పడుతూ జీవితాలను సాగిస్తున్నారని డ్రైవర్లకు తనవంతుగా ప్రమాదభీమాను అందించటం సంతోషంగా ఉందన్నారు. ఇంకా ఎవరైన ప్రమాదభీమా చేయించుకోలేని వారు ఉంటే తమ కార్యాలయంలోని సిబ్బందిని కలిసి వివరాలు అందించాలన్నారు. డ్రైవర్ల కష్టసుఖాల్లో పాలుపంచుకోవటం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. గత 12 సంవత్సరాల నుండి మంథని ప్రాంతంలో మార్పుకోసం ప్రజలు చూస్తున్నారని గత పాలకుల ఆసమర్థతతో ఈప్రాంతం ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. నియోజకవర్గం ప్రజలు ఒకసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కలి ్పస్తే అట్టడుగు వర్గాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. గతపాలకులు మంథని ప్రాంతానికి ఒక మంచి ఆసుపత్రి, పరిశ్రమను తీసుకరాలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఊపి జిల్లా అధ్యక్షుడు కీసరి సదయ్య, ఉపాధ్యక్షుడు గుర్రాల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి నరేశ్, జిల్లా ఇంఛార్జీ గుండవేన స్వామి, మండల అధ్యక్షుడు బందెల శ్రీనివాస్, కుమార్, రవీందర్, రేపాక శంకర్, బి.సాగర్, బూడిద గట్టయ్య, రాం శ్రీనివాస్, బూడిద జైపాల్, కోరబోయిన మల్లిక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ సమావేశంలో 15 అంశాలను తీర్మానం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల మున్సిపల్ కార్యలయంలో మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అధ్యక్షతన నిర్వహించించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ అధ్వర్యంలో 15 అంశాలను తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మేడే సందర్భంగా మున్సిపల్ అవుట్ సోర్సింగ్ పద్దతిన పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రస్తుత వెతనం 1000 పెంచుతూ జివోను అమలు చేయడం జరుగుతుందని అన్నారు.42 లక్షల రగుడు ఫిల్టర్ బెడ్ నిర్వహణకు పరిపాలనమైన మంజూరి ఇవ్వడం జరిగిందన్నారు.జూన్ 19న తెలంగాణ హరితోత్సవం సందర్భంగా ప్రతి ఇంటింటికి మొక్కల పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు నిర్మూలన దినోత్సవ ర్యాలి

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందకుంట గ్రామంలో ప్రపంచ పొగాకు నిర్మూలన దినోత్సవ ర్యాలిని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసీదాస్ మాట్లాడుతూ పొగాకు, గుట్కా, తంబాకు, బీడీ, సిగరేట్లు వాడటం వలన వచ్చే క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె జబ్బులు మొదలగు వ్యాధుల గురించి ప్రజలకు వివరిస్తూ 'మనకు ఆహారం కావాలి - పొగాకు కాదు', 'పొగాకు వాడొద్దు - క్యాన్సర్‌కు గురి కావద్దు', 'బహిరంగ ప్రదేశాలలో - పొగత్రాగడం నేరం', 'ధూమపానం - ఆరోగ్యానికి హానికరం' వంటి నినాదాలతో ఇల్లందకుంట గ్రామంలో వైద్య సిబ్బంది ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, ల్యాబ్‌టెక్నీషియన్ సంజీవ్‌కుమార్, ఫార్మసిస్ట్ రాజు, ఎఎన్ఎం రజిత, ఆశాలు మమత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్యాలలో పౌరహక్కుల దినోత్సవం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని మండల తహసీల్దార్ టి.మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై, పౌరహక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలసి సోదరభావంతో జీవించాలని సూచించారు. దళిత కాలనీల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పాలకమండలి సభ్యులు, సీనియర్ అసిస్టేంట్ రవీందర్ రావు, వీఆర్ఏలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని గ్యాస్‌గోదాం ఎదురుగా ఉన్న వాటర్‌సర్వీస్ సెంటర్‌లో పనిచేస్తున్న యువకుడు బుధవారం ప్రమాదవ శాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి మండలంలోని చల్లపల్లి గ్రామానికి చెందిన శనిగరం కుమారస్వామి (20) వాటర్‌సర్వీస్ సెంటర్‌లో పనిచేస్తు హార్వేస్టర్‌ను కడుగుతుండగా ఆకస్మాత్తుగా విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త.



పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన జడల సురేందర్‌ను కెసిఆర్ సేవాదళం ముత్తారం మండల అధ్యక్షుడు ఎడ్ల సంతోష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జడల సురేందర్‌ను శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రామక్రిష్టాపూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు తాటి నగేష్, యూత్ ఉపాధ్యక్షుడు నూనె నవీన్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

-శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి
-మే నెలలో 92శాతం ఉత్పత్తి సాధించిన శ్రీరాంపూర్ ఏరియా

నస్పూర్, ప్రభాతవార్త

ఈ నెల 5న శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులతో సహా పాల్గొని విజయవంతం చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి కోరారు. బుధవారం జియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ మే నెలలో శ్రీరాంపూర్ ఏరియాలోని భూగర్భ గనులు 103 శాతం, ఉపరితల గనులు 90శాతం ఉత్పత్తితో శ్రీరాంపూర్ ఏరియా 92శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులు అధికారులు కార్మిక సంఘాల నాయకుల సహకారంతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి శ్రీరాంపూర్ ఏరియాకు కేటాయించిన నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం సింగరేణి సంస్థ 50 మిలియన్ టన్నుల నుండి 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధన దిశగా అడుగులు వేస్తుందన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తితో పాటు ఉద్యోగుల సంక్షే మానికి అధిక ప్రాధా న్యత ఇస్తుందని అన్నారు.




ఉద్యోగుల సంక్షే మంలో భాగంగా ఉద్యోగుల సొంత ఇంటి కళను సాకారం చేసేందుకు ర్యార్థం భూగర్భ గనుల్లో మ్యాన్ రైడింగ్ ఏర్పాటు, 10 లక్షల వడ్డీ లేని గృహ రుణాలు, ఉద్యోగుల పిల్లలకు మెరిటన స్కాలర్ షిప్‌లు, యువతకు పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కొరకు శిక్షణ, సింగరేణి సేవా సమితి ద్వారా యువతకు వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఏరియాలోని అన్ని గనుల్లో ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ నెల 5న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రగతి మైదానంలో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేడుకల్లో భాగంగా ఉద్యోగులకు సింగరేణి ప్రగతి నివేదిక పుస్తకంతో పాటు మిఠాయిలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిజియం (పర్సనల్) అరవింద రావు, డిజియం (ఐఈడి) చిరంజీవులు, సీనియర్ పిఓ కాంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీల ఆత్మగౌరవం కోసమే శాశ్వత సభ్యత్వ నమోదు

- కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధనకు పాటుపడుదాం
- రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్‌రావు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ పద్మశాలీల ఆత్మగౌరవం కోసం సంఘటిత శక్తిని చాటుకునిందుకే శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గడపగడపకు చేపట్టామని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్‌రావు అన్నారు. ఆదిలాబాద్‌లోని పద్మశాలి సంఘ భవనంలో సభ్యత్వ నమోదు, జిల్లా కన్వీనర్ కో కన్వీనర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రభాకర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై నియామక పత్రాలను అందజేశారు. రెండ రోజు బుధవారం పద్మశాలీ సంఘం సభ్యులతో సమావేశమై పారదర్శకంగా జవాబుదారితనంగా పది రూపాయలతో శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టా లని సూచించారు. 18 సంవత్స రాల నిండిన ప్రతి ఒక్కరికి శాశ్వత సభ్యత్వ రసీదు అందించి మన



బలాన్ని చాటు కోవాలన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేత రమేష్ మాట్లాడారు. హైదరా బాద్‌లోని నారాయణగూడ కేంద్ర కార్యా లయం నుంచి సంఘం కార్యకలా పాలు నిర్వహిస్తున్న ప్రాంత పద్మశాలీ సంఘం బీసీ వర్గాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని, సామాజిక సేవా కార్యక్ర మాల్లోను ముందుం టుందన్నారు. ఈకార్య క్రమంలో పోప జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్, గౌరవా సలహాదారు టి.అచ్చిరాం, మాజీ ఎంపీపీ గంగుల మల్లేష్, మంచిర్యాల పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బాబు, పద్మశాలి సంఘం నాయకులు భోజన్న, హనుమాన్లు, రుమాల రమేష్,మోర కిష్టన్న, సుధాకర్, రుమాల సురేష్ పాల్గొన్నారు.

## జువ్వెలర్స్ షోరూమ్‌ను ప్రారంభించిన మంత్రి అల్లోల

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణం బుధ వార్‌పేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కేదార్‌నాథ్ జ్యువెల్లర్స్ షోరూమ్‌ను బుధవారం రోజు మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి ప్రారంభి ంచారు. షోరూమ్‌లో మంత్రి పూజలు నిర్వహించారు. యజ మాని గంట రాకేష్‌కు శుభా కాంక్షలు తెలిపి వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం షాపు యజమాని రాకేష్ మంత్రిని శాలువతో సత్కరించారు. మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, మాజీ డిసిసిబి చైర్మెన్ కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి, అల్లోల మురళీధర్‌రెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మెన్ ధర్మాజి రాజేందర్, పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, పాకాల రాంచందర్, ప్రజాప్రతినిధులు,ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని, ముఖ్యమంత్రి సభాస్థలిని పరిశీలించిన మంత్రి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా బీఆర్ఎస్ భవన కార్యాలయంలో ఏర్పాట్లను, సీఎం సభాస్థలి మైదానంను బుధవారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పరిశీలించారు. బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం, బహిరంగ సభ వద్ద ముఖ్యమంత్రి వేదిక, పార్కింగ్, తదితర ఏర్పాట్ల గురించి సిబ్బందికి సూచనలు చేశారు. బహిరంగ సభవద్ద జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అల్లోల గౌతమ్‌రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మెన్ రాంకిషన్‌రెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మెన్ ధర్మాజిగారి రాజేందర్, మార్కెట్ చైర్మెన్ చిలుక రమణ, ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి, అల్లోల మురళీధర్‌రెడ్డి, పాకాల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్ (టి) దర్గా వద్ద చాదర్ సమర్పించిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :

సిర్పూర్(టి) మండల కేంద్రంలోని సయ్యద్ తాలీబ్ అలిషా బాబా దర్గా వద్ద జరిగిన ఉర్సు ఉత్సవాల సందర్భంగా బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చాదర్ సమర్పించారు. నియోజక వర్గంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు కిజర్ హుస్సేన్, ఉప సర్పంచ్ తోట మహేష్, వార్డు మెంబర్ ఇఫాత్ హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు ఎంఎ అఖిల్, నాని, అస్లాం, ఆసిక్ హుస్సేన్, దర్గా డెవలప్‌మెంట్ కమిటి సభ్యులు,పాల్గొన్నారు.



# పర్యావరణ పరీరణకు ఉద్యోగులు పాటుపడాలి

-రాష్ట్ర అవతరన దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి
-శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి

నస్పూర్, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణకు ఉద్యోగులు పాటుపడాలని, పర్యావరణాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-7గని పై ఏర్పాటు చేసిన సమావేశంలో జియం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి వ్యాప్తంగా ప్రతి యేడాది పెద్ద సంఖ్యలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ నెల 5న శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులతో సహా పాల్గొని విజయవంతం చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరలన మేనేజర్ బి.సంజీవ రెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం సింగరేణి సంస్థ అద్భుత ప్రగతిని సాధిస్తుందన్నారు. వేడుకల్లో భాగంగా ఉద్యోగులకు సింగరేణి ప్రగతి నివేదిక పుస్తకంతో పాటు మిఠాయిలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు, గని మేనేజర్ సాయి ప్రసాద్, రక్షణ అధికారి రవి శంకర్, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరి మెండె వెంకటి, అండర్ మేనేజర్లు రవీందర్, వెంకట రామ్, శ్రీనివాస్, ఫిట్ ఇంజనీర్ ప్రవీణ్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్లు సుధీర్ రెడ్డి, తోట రమేష్, గని వెంటిలేషన్ అధికారి జగదీశ్వర్ రావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ప్రేమ్ కుమార్, సంక్షేమ అధికారి సంతన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గెడం కేశవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కార్పొరేట్ ప్రయివేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరి కట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గెడం కేశవ్ అన్నారు. బుధ వారం విద్యారంగ సమ స్యలపై ఆదిలాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయి ంట్ కలెక్టర్ నటరాజ్‌కు వినతి పత్రం పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గెడం కేశవ్ మాట్లాడారు. కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీకి గురి చేస్తున్నారని, తక్షణమే ఇలాంటి చర్యలు చేపడుతున్న కార్పొరేట్ ప్రయివేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేస్రం ప్రవీణ్, జిల్లా నాయకులు పెందూర్ తుకారాం, ఆకాష్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై దోపిడీని అరికట్టాలని రైతుల రాస్తారోకో

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ధాన్యం కొనుగోళ్లపై దోపిడీని అరికట్టాలని నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలంలోని సిర్గాపూర్ గ్రామ జాతీయ రహదారిపై రైతులు బుధ వారం రాస్తారోకో చేపట్టారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి తూకంలో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని నినాదాలు చేశారు. వీరికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కొనుగోలుచేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా రైస్ మిల్లర్లకు తరలించాలన్నారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై గంగాధర్ అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడి ఆందోళన విరమింపచేశారు.